M Reg. No. 3152

7-7-50 శుక్రవారము

# కాంగ్రెస్ బ్రతుకు కోర్టుల కెక్కింది

ESTD. 1930

# జమీన్ రైతు

2 అణాలు 'THE ZAMIN RYOT' An Andhra National Kisan Weekly, Nellore.

| సంపుటి 22 | సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు | సంచిక 27 |
| --- | --- | --- |

## ప్రకాశం పంతులుగారి సలహా సంప్రదింపులతో హైకోర్టులో పశ్చిమ గోదావరి దావా?

[మా విజయవాడ విలేకరి]

"ఆడ బెంగాలీ తురగ్రివాదయితేనా, ఏంచేసే వాడో తెలుసా" అని అడిగాడు శిష్యపరమా ణువు శంకరాన్ని గురువుగారు గిరీశం.

ఆనాడు గిరీశంగారి ఉద్బోధనలు వెంకటే శంను కార్యదక్షుడిగా చేసినట్లు శ్రీ గురజాడ వారు చిత్రించలేదు.

కాని ఆనాటికీ యీనాటికీ ఆ ప్రశ్న మాత్రం చరిత్రలో పరిష్కృతమవుతానే వుంది. నిన్న, మొన్నటి చరిత్రలో ఉదాహరణ చూపాలంటే

వెంటనే బెంగాల్ దావా నిలుపబెట్టి తీర్పు యిచ్చినవెంటనే ఆంధ్రదేశంలోగల కొన్నికలు గూర్చి హైకోర్టులో ఒక దావా వేయాలను కున్నారు.

అనుకున్నట్లు తీర్పు రావాలన్నింది, దావా వేయనూ వేశారు. ఆంధ్రకేసరి సలహా సంప్రదింపు లతో శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణగారు పశ్చిమగోదావరిజిల్లాలో కాంగ్రెసు పంచాయితీ ఎన్నికలు కొత్త కాంగ్రెసు నియమావళికి విరుద్ధ ముగా జరుగుతున్నాయని వాటిని నిలుపదలచేసి, విచారించవల్సిందని కోరారు.

ఎన్నికలు తాత్కాలికంగా నిలుపవల్సిందిగా హైకోర్టు ఉత్తర్వులను జారీచేసింది.

కోర్టులోవున్న కేసునుగూర్చి ఏవిమర్శలుగాని చేసినా కోర్టుధిక్కారణ నేరమేగనుక, ఆ విషయం

— కొరకు 9-వ పేజీలో.

## ఫార్మోజాను ఎర్రచైనా ముట్టడిస్తే, కొరియా జ్వాల ప్రపంచచిచ్చుగా పరిణమించవచ్చు

కొరియా యుద్ధం ప్రారంభమయి అప్పుడే పన్నెండు రోజులు అయింది. కాని ఒక్క వారంలో అటో, యిటో తేలగలదని మొదట్లో వూహించాముగాని, అది అంతత్వరగా అంత మయ్యేటట్లు కనుపించడంలేదు.

### ఇండియా సమ్మతి

దక్షిణ కొరియాపై, వుత్తర కొరియా దురా క్రమణ ప్రతిఘటనకు అన్ని దేశాలు సహాయం చేయవలసిందిగా భద్రతాసంఘ తీర్మానాన్ని భారత ప్రభుత్వం ఆమోదించింది. భారత ప్రభుత్వ యీ నిర్ణయాన్ని పలువురు పలువిధాలుగా విమ ర్శించారుగాని, భారతదేశ తటస్థ విధా నానికి, నెహ్రూ అభిప్రాయాలకు ఏ విధంగా కూడా యీ తీర్మానం విరుద్ధంగా లేదని స్పష్టం చెయ్యబడింది. ఇది తాటస్థ్య విధానంగా లేకపో వచ్చునుగాని, తన అమెరికా పర్యటనలో వెలి బుచ్చిన విధంగా, ఆసియాఖండంలోని ఏదేశంపై గాని దురాక్రమణ జరిగినా భారత ప్రభుత్వం ముక్కుమూసుకొని కూర్చోనదు అన్న నెహ్రూ ప్రకటనకు, భారత ప్రభుత్వ యీ విధానం అను

### యుద్ధ పురాణం



దక్షిణకొరియా ఆపద్బాంధవుడు ట్రూమన్

వుత్తరకొరియాకు ప్రత్యక్షంగా సహాయం చేయగలమనే వారి వుద్దేశ్యంగా వుంటుంది. యుద్ధం కొరియాదాటి చుట్టుప్రక్కల వ్యాపించి నట్లయితే, ముందుజాగ్రత్తగా తమ సైనిక సంప త్తిని చైనా మంచూరియాలో ముఖ్యంగా కేంద్రీకరి స్తున్నదట.

★ ★ ★

### ఈజిప్టు వ్యతిరేకత

భద్రతాసంఘ తీర్మానాన్ని ఈజిప్టు వ్యతిరే కించింది. ఇది అగ్రరాజ్యాలమధ్యపోరని, ఇలాంటి దురాక్రమణవివాదాలు ఇదివరలో భద్రతాసంఘం దృష్టికి తెచ్చినప్పుడు, అప్పుడు అదేమిచేయలేకపో యిందని, యీపరిస్థితుల్లో తమదేశం యీ తీర్మా

— కొరకు 8-వ పేజీలో.

## భద్రతాసంఘ తీర్మానానికి ఇండియాతో చేర్చి 40 దేశాల సమర్థన - ఎర్రచైనా బెదరింపు - రష్యా ఆగ్రహం - ఫార్మోజాపై ముట్టడికి ప్రయత్నం? - కొరియా రంగానికి అధిక సేనలు-

గుణంగా వున్నది. అందువల్లనే భద్రతాసంఘ తీర్మానాన్ని యిండియా ఆమోదించడం జరిగింది. కాని ప్రస్తుతం దక్షిణ కొరియాకు సైనికంగా గాని, మరేవిధంగాగాని ప్రత్యక్షంగా సహాయం చేసే ఆలోచన భారత ప్రభుత్వానికి వున్నట్టు తోచదు.

ఈయుద్ధం యిట్లనే కొనసాగాలని యిండి యాకు ఏకోశానాలేదు. ఈ యుద్ధప్రమాద నివా రణకు, ఇప్పుడు కొరియాలో జరుగుతున్న పోరుకు స్వస్తిచెప్పి, మధ్యవర్తిద్వారా రాయబారాలు సాగించి సమస్యను పరిష్కరించుకోవచ్చునని భారతప్రభుత్వం సూచించింది. దీనికి అనుగుణం గానే రష్యా, అమెరికా అధికారులనుగాని, అవి సాధ్యపడనప్పుడు అగ్రరాజ్యాలన్నిటిని సమా వేశపరచి సామరస్యం సాధించుటకు, భద్రతా సంఘాధ్యక్షుడు, ఇండియాప్రతినిధి శ్రీ బెనిగల్ నరసింగరావు, భద్రతాసంఘంలో తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. ఈసందర్భంలోనే, అనేక సమస్య లకు ప్రతిష్టంభనా కారణంగావున్న చైనా సభ్యత్వవిషయంలోకూడా యిండియా శ్రద్ధవహి స్తున్నది.

భద్రతాసంఘ మొదటి తీర్మానాన్ని వుత్తర కొరియా అమలుజరిపివుంటే, పరిస్థితి యింత విష మించేదికాదు.

★ ★ ★

### చైనా ధోరణి

కమ్యూనిస్టుచైనా అమెరికాదుర్యమ, భద్రతా సంఘ తీర్మానాన్ని నిశితంగా విమర్శించింది. ఎంతటి విషమస్థితిలోనైనా ఎదుర్కొనుటలో ఆసియా ప్రజలందరు వుత్తరకొరియాఅండన నిల్వగలరని మావో టుంగ్ ప్రకటించాడు. అంటే తాము



సువాసనకు! రుచికి!! గుణమునకు!!!

ఎల్లప్పుడు



★ జయా కాఫీ

వాడుడు

వెలస్వల్పము! ఫల మధికము!!



## 'నేతా జీ ఆమ్లా' హేరాయిల్

చల్లదనము నిచ్చును – కండ్లు మంటలు పోగొట్టును

అతికళ్ళిమ – వేడివలనకల్గు తల – మాడు నొప్పులను పోగొట్టును

వనమూలికలతోకలిసి సువాసన చేర్చబడియున్నది,

☞ అన్ని షాపులలో దొరకును ☜

ఏజంట్సు: సీతారాం జనరల్ స్టోర్సు ఏజన్సీస్,

బెజవాడ - సికింద్రాబాద్ - బరంపురం



## వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము

చింతలూరు.

శాస్త్రీయమైన ఆయుర్వేద ఔషధము

లభించును

బ్రాంచి: ట్రంకురోడ్డు - నెల్లూరు.




## కామినియానూనె [రిజిష్టర్డు]

శిరోజములకు - మెదడుకు - అద్భుత మైన శాస్త్రోక్తమగు తలనూనె.



వెంట్రుకలు రాలిపోవుటను నివారించును - శిలను - మెదడును చల్లపరచి - వెంట్రుకల మొదళ్ళను గట్టిపరచును. శిరోజములకు అంద మును కాంతిని కలిగించి సుగంధ పరిమళము వలన మనమునకు సౌఖ్యమొసంగి తృప్తి పరచును—

## ఓటో దిల్ బహార్ (రిజిష్టర్డు)



ఆకర్షణీయమును ప్రజానురంజకమునగు ఈ వాసనద్రవ్యమును వాడుకొని మీరు మీ సహవాసను ఆనందము నొందుడు.

సువాసన నొసగుటయందు అసమాన ప్రఖ్యాతిని చిర కాలమునుండి గడించియున్న యీ వాసనద్రవ్యమును కొన్ని బొట్లు మీ చేరుమాలుపై చల్లుకొనినచో చుట్టు ప్రక్కలనెల్ల ఘుమఘుమ మనోహరవాసన వెదజల్లును.

శుభ్రమైన, అత్యుత్తమమైన సబ్బులు.

AGENTS:-Anglo-Indiau Drug & Chemical Co., BOMBY 2 A



జమీన్ రైతు

| | |
|---|---|
| సంవత్సరం చందా | 6—4—0 |
| విడిప్రతి | 0—2—0 |


### శిస్తు తగ్గుదల చట్టం

ఒకటి 2 అణాలు, పోస్టేజి 9 పైసలు "జమీన్ రైతు" ఆఫీసుకు వ్రాయండి.




### కోవూరు

సూపర్నెంటెండెంట్ యిన్స్పెక్టరు వెంకయ్య గారు రిటైర్ అయ్యారు.

స్థానికోద్యమందు జనపదోద్యోగ్యత
సాటిచెప్ప కొంపమునకు పోవు
పాలు పెరుగు కొలకు ప్రాణాలు తీయువు
రాదె తమ్ము వొగడ రాళ్లపల్లి.

— శివారెడ్డి

### కందుకూరు

29 తేది జిల్లా పంచాయితీ ఆఫీసరుగారి అధ్య క్షతన పంచాయితీ బోర్డు సభ్యులు సమావేశమై శ్రీ దివి పిచ్చయ్యచౌదరి ఎల్. ఎల్. బి. గారిని అధ్యక్షులుగా ఎన్నుకొనిరి.

జిల్లాబోర్డు పోయినా, పంచాయితీ బోర్డు యినా దక్కింది. యింకనుకు. కార్యరూపంలో ఎట్లాటి "అభ్యుదయం" వుంటుందో చూడవలసి వుంటుంది.

### అయ్యవారిపల్లె

మా గ్రామంలో ఆవు కడుపున ఏనుగు ఆకారం గల జంతువు పుట్టి వెంటనే మరణించినది. దానికి తొండము కూడా కలదు. ప్రజలు తండోపతం డములుగా వచ్చి చూచిపోతున్నారు. –ఒ. వి.

### కంభాలదిన్నె

కలరా 20 మందిని కాలగర్భంలో కప్పివే సింది. భగవంతుని పుణ్యాన దాని వుధృతం తగ్గి, క్రొత్తగా ఎవ్వరికీ తగులలేదు. —మూర్తి

### మోపాడు

రిజర్వాయరులో ప్రస్తుతం 21 అడుగుల నీరు కలదు. 26-6-50 తేది నుండి కాల్వకు నీరు వదలు తున్నారు. లక్ష్మీ ప్రసన్నులకు తప్ప, సన్న రైతు లకు ఆ నీరు త్వరగా అందుచట్లులేదు.

—ఒక రైతు.

### చాకిచర్ల

చక్కెర కోటా మా గ్రామానికిచ్చి మూడు నెలలయింది. కారణం మాకు తెలియదు. తాసిల్దారు వారు యిది గమనించి, లోపమెక్కడుందో వెతికి మాకోటాకూడా కాస్త తీపిచేయ గోరడమైనది.

—గ్రామస్థుడు.

### సిద్ధిపురం

డివిజనల్ పోస్టల్ యిన్స్పెక్టరు శ్రీ రామ శేషగిరిరావుగారు 26 తేది మా గ్రామంలో పోస్టా ఫీసు తెరిచారు. ఈ విషయం చుట్టుప్రక్క గ్రామస్థులు తెలుసుకొనగోరడమైనది.

—గ్రామస్థులు.

* * *

ఇప్పుడున్న హెడ్మాస్టరు వచ్చినప్పటినుండి స్కూలు సక్రమంగా జరగడంలేదని, గ్రామస్థులు యీ విషయాన్ని జిల్లా బోర్డు ప్రెసిడెంటు, డి. ఇ. ఓ. గార్లకు తెలియజేశారని శ్రీ కొండారెడ్డి చంద్రశేఖర రెడ్డిగారు తెలియజేస్తున్నారు. విద్యా శాఖాధికార్లు యీవిషయం విచారించగోరడమైనది

## గ్రంథ సమీక్ష

### అశ్రుమాల

కవి: శ్రీ వారపరెడ్డి రామిరెడ్డి.

ప్రచురణ: కవికోకిల పబ్లికేషన్సు, నెల్లూరు.

వెల: ఒక రూపాయి.

ప్రాప్తిస్థానం: కవికోకిల పబ్లికేషన్సు, 150. కాపువీధి, నెల్లూరు.

ఈ కావ్య సంపుటిలో శ్మాశానాలు, రక్తాశ్రువులు, సంధ్య అను మూడు భాగాలు ఉన్నాయి-

కయ్యూరు వీర సోదరులకు "శ్మాశానాలు"; మలోత్పాది మరతుపాకి గుండుకు బలి యైన బాపూజీకి "రక్తాశ్రువులు"; అభ్యుదయం వైపుకు తన్ను నడిపించుతున్న ప్రేయసి రమణకు "సంధ్య" అంకితం చేయబడ్డాయి. ఇలా అంకిత మివ్వటంలో ఎంతో ఔచిత్యమూ, ఇంతింతన రాని నిగూఢభావ ప్రకటనా విదితమౌతుంది. నిరంతర శారీరక కష్టంతో కండలరగ కష్టించి, తమ శ్రమ ఫలితాన్ని – కులకు, భోగలాలసులైన పరులకు పంచిపెట్టే కష్టజీవుల కోసం కవి కార్చిన కన్నీరే "శ్మాశానాలు". జాతి జనకుడైన బాపూజీ కోసం గుండె బద్దలై "అయ్యయో, తండ్రి, యెంతటి అన్యాయమిద్ది" యని విలపించిన విలాప గీతికలే "రక్తాశ్రువులు". 'ముందుకు సాగు ప్రజాళి కాపి చీకాకొనరించుచున్న అధికార సనాతన సంఘ నీతికి సాకివ సంధి లక్షణవు నూతన' లను వివరించి—

"గత చరిత్రనెల్ల గాలించి చూచినా
పటు దురాశపరుల కుటిల నీతి
పరుల రక్తమందు పావని పుటలేదు
రాజురాణి కథల రక్తదప్ప–"

యన్న సత్యాన్ని తేటపరచి తలపు తరగలలో మునుగ తేలేదే– "సంధ్య".

ఈ కవి ఆశయమే మహోత్కృష్టమైనది.

'అకటచిత్రతో అదలి యార్చెదు
లోకపు దీనరోదనముల్
సోకని మేడలన్ ప్రజయ లోలత
మత్తిలు గొప్పవారితో
నాకు పనేమి? నా కవిత దివంబులు
బాధల కెళ్ళబుచ్చు యీ
లోకపు దీన మానవులలోగొను
కష్టపు గాథ వ్రాసెదన్ "

సంఘ దుస్థితిని కళ్ళారాచూచి, తానుగా అనుభవించి, 'నిరాశతో కుమిలిపోయి "తప్పు పద్ధతి ఇంక దిద్దరాకుండా? కనరి నాలుకకిల్లే కాలిపోతుందా?" అని విలపిస్తారు. విలపిస్తాడే కానీ వెర్రిగా ఆకాశంవైపుచూడడు, తనకర్మ ఇట్టిదని తిట్టిపోసుకోడు, నన్నురక్షింపవే సర్వేశ్వరా!' యని మొత్తుకోడు. సత్యాన్వేషియైన యీకవిలోని గొప్పతనమదే.'పెద్దలొసిదార్పులను, "సంఘమొనరించు అక్రమచర్యలకును దైవఘటన మంచోదార్తు ధర్మపరులు" అని యీసడిస్తారు.

"అకటను మమ్ము జంపి తామనుభవించి
పూర్వజన్మకర్మమనియు పుణ్యమనియు
మతముపేర మమ్మ్యాదార్చి మాయదేవు
కొకని గల్పించి మారక్త మూడ్చినారు.

—కొరకరీ న చేటలో

